# పర్యాటక రంగం అభివృద్ధికి తెలంగాణలో పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి

**సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టును అద్భుతంగా తీర్చిదిద్దుతాం:మంత్రి జూపల్లి కృష్ణారావు**





**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 25:**లిస్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరుతో కలసి సోమశిల, అమరగిరి ద్వీపం, ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మంత్రిరాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా మంత్రి జూపల్లి సోమశిల, అమరగిరి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నార్లాపూర్ రిజర్వాయర్, కొల్లాపూర్ లోని మాధవస్వామి ఆలయం, జెటప్రోలు మదనగోపాల స్వామి దేవాలయాన్ని సందర్శించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రి జూపల్లి వెంట పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు, కలెక్టర్ బదావత్ సంతోష్, ఇతర అధికారులు ఉన్నారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్/యూనియన్ టెరిటరిస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్టమెంట్(సాస్కి)' పథకం కింద రూ.68.10 కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులతో పర్యావరణం, జల వనరులు, ఆలయాలు, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ గేమ్స్ కు పుష్కలమైన వనరులు ఉన్న సోమశిల, అమరగిరి ద్వీపం, ఈగలపెంటను అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పర్యాటక శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు సంబంధించిన ప్రతిపాదనలు, కార్యాచరణపై పర్యాటక శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు కేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని, రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకువెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. త్వరలో టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ొ% పర్యాటక రంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకెళ్తామని, ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్/యూనియన్ టెరిటరిస్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్టమెంట్(సాస్కి)' పథకం కింద రూ.68.10 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఆ నిధులతో పర్యావరణం, జల వనరులు, ఆలయాలు, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ గేమ్స్ కు పుష్కలమైన వనరులు ఉన్న సోమశిల, అమరగిరి ద్వీపం, మల్లేశ్వరం, ఈగలపెంటను అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని వివరించారు. క్లస్టర్ 1: ఈగలపెంట అరైవల్ జోన్, ఈగలపెంట విహార యాత్ర, ఈగలపెంట రివర్ క్రూయిజ్, చెంచు ట్రైబల్ ఎక్స్పీరియన్స్,క్లస్టర్ 2: సోమశిల వెల్నెస్ అండ్ స్పిరిచ్యువల్ రిట్రీట్ ఉంటాయని అన్నారు.




నవభూమి
హైదరాబాద్
26 జూన్ ,2025 గురువారం పేజీలు:11
www.epaper.navabhoomi.in


# కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తాం ఆరోగ్య తెలంగాణను నిర్మిస్తాం: భట్టి



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 25:**పెద్ద ఎత్తున ఉపాధి, ఆదాయాన్ని సృష్టించే కుటీర పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ట్యాంక్ బండ్ పై బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకానికి సంబంధించిన స్టాల్స్ ను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. చేతివృత్తులు, కళాకారుల ఉత్పత్తులు సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతాయి అన్నారు. చేతి వృత్తుల ఉత్పత్తులను ప్రోత్సహించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల 25 నుంచి 29 వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, హైదరాబాద్ నగరానికి చెందిన వారే కాకుండా ఇతర జిల్లాల నుంచి కుటీర పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తుల ప్రదర్శన జరుగుతుందని ఈ ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ప్రజలు ఉపయోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఈ ప్రదర్శనను తిలకించి నచ్చిన వస్తువులు, పర్యావరణహితమైన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఉత్పత్తులు కొనుగోలు చేసి చేతి వృత్తుల వారికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం సూచించారు. బిసి కార్పొరేషన్ల పై ప్రత్యేక దృష్టి సారించి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారుచేసిన మట్టి పాత్రలు మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు పూసల వారి సామగ్రి అదే విధంగా పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు గౌడ అన్నలతో ఏర్పాటుచేసిన నీరా ఉత్పత్తులు, వారు తయారు చేసిన వస్తువులను డిప్యూటీ సీఎం ఆసాంతం పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బెస్త సోదరులచే ఏర్పాటుచేసిన చేపల వంటకాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కలిసి డిప్యూటీ సీఎం ఆరగించారు.

## అంజలి హత్య కేసు ఛేదన

# ముగ్గురిపై కేసు నమోదు

**విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించిన డిసిపి సురేష్ కూమార్**






**కుత్బుల్లాపూర్ – జూన్ 25:(నవభూమి ప్రతినిధి)**జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన అంజలి హత్య కేసులో నిందుతుల వివరాల తమ ప్రేమ వ్యవహారానికి పదే పదే అడ్డొస్తుందని పదవ తరగతి చదువుతున్న కన్న కూతురే తేజశ్రీతన ప్రియుడు, ప్రియుడి తమ్ముడితో కలిసి తల్లిని హత్య చేశారని తెలిపిన పోలీసులు.ఈ నెల 23 న సోమవారం సాయంత్రం షాపూర్ నగర్ లోని మృతురాలి ఇంట్లో అంజలి(39) పూజ చేస్తుండగా పక్క ప్లాన్ తో గొంతు నులిమి, తలపై కొట్టి హత్య కు పాల్పడ్డట్లుగాదర్యాప్తులతేలిందన్నారు పోలీసులు.గత కొద్ది నెలలుగా నిందితురాలుకన్న కూతురుతల్లితో గొడవలు పడుతూ ఉండేదని,తన ప్రేమ విషయంలోనూ అడ్డొస్తుందనే ఉద్దేశంతో తల్లిని హత్య చేసినట్లు నిందితురాలు దర్యాప్తులో తెలిపిందని అన్నారు.ప్రియుడు శివ(19) డిజే ఆపరేటర్గా పనిచేస్తూఉండేవాడని,ముగ్గురు నిందుతులపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు డీసీపీ సురేష్ కుమార్.

# లుక్కా హిమజకు టీజి పిజి లాసెట్‌లో ఫస్ట్‌ర్యాంకు

**■ హైదరాబాదు విద్యార్థిని ఘన విజయం. సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తిగా అవ్వాలన్న ఆశయం**



హైదరాబాదు–నవభూమిబ్యూరో

2025లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేట్ లా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (TG PGLCET) ఫలితాలు ఈ రోజు విడుదలయ్యాయి. ఈ పరీక్షలో హైదరాబాదు ఎల్.బి.నగర్‌లోని హిమపురి కాలనీకి చెందిన లుక్కా హిమజ రాష్ట్రంలో మొదటి ర్యాంక్ సాధించారు. కుటుంబం, గురువులు, మిత్రుల మద్దతుతోనే ఈ విజయం సాధించగలిగానని ఆమె అన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లా లో హిమజ ఐదేళ్ల బీఏ, ఎల్ఎల్‌బీ కోర్సు చదివారు. చదువులో చిన్ననాటి నుంచే ప్రతిభ చూపిన హిమజ పదవ తరగతి హైదరాబాదు టాలెంట్ స్కూల్లో చదివి 10/10 గ్రేడు సాధించగా, లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీ, ఉప్పల్లో ఇంటర్ చదివి కాలేజీ టాపర్‌గా నిలిచారు.

హిమజ తండ్రి ఎల్.టి. చంద్రశేఖం రావు సుప్రీం కోర్టు న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఆయన సుప్రీం కోర్ట్ బార్ అసోసియేషన్ సభ్యుడు. తల్లి శ్రీరేఖ తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా ఉన్నారు. బాబాయి పులి మధుసూదనరావు, పినతల్లి సుభాషిణి కూడా హైకోర్టులో న్యాయవాదులే. అక్క డాక్టర్ లుక్కా దివిజ ఎం.డి. జనరల్ మెడిసిన్ చేస్తున్నారు.

ఈ విజయంపై హిమజ స్పందిస్తూ, సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి అవ్వాలని తన ఆశయం అని తెలిపారు. హిమజకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**కుటుంబసభ్యుల ఆనందోత్సాహాలు**



## జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్గా బాధ్యతలు స్వీకరించిన మురళీ కృష్ణ



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 25:**జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్గా వారణాసి మురళి కృష్ణ బాధ్యతలు తీసుకున్నారు. హైదరాబాద్లోని మలక్పేట తిరుమల హిల్స్ కాలనీలోని జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ నివాసంలో మంగళవారం మురళి కృష్ణ నియామక ఉత్తర్వులు కేఎస్ఆర్ గౌడ చేతుల మీదుగా తీసుకున్నారు. త్వరలో విజయవాడలో జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేసి వెంటనే పార్టీ విస్తరణ కార్యాచరణ చేపడతామని మురళి కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. నవ తరానికి సరికొత్త రాజకీయాన్ని అందించే లక్ష్యంతో పని చేస్తూ రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో జై స్వరాజ్ పార్టీ అధికారం చేపట్టే విధంగా తమ కార్యాచరణ ఉంటుందని మురళి కృష్ణ ధీమా వ్యక్తం చేశారు.

## బాల భవన్ సేవలు అమోఘమైనవి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 25:**తెలంగాణ రాష్ట్రం లోని జవ హర్ బాలభవన్ వ్యవస్థ నిర్మా ణానికి నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 23 జూన్ 19 66 లో గౌరవ శ్రీమతి ఇందిరా గాంధీ అంకురార్పణ చేసిన రోజు. గౌరవ జవహర్ లాల్ నెహ్రు మానస పుత్రిక గా జవ హర్ బాల భవన్ సంస్థ దేశ వ్యాప్తం గా పసిప్రాయం లో ఉ న్న పిల్లల్లో సృజనాత్మక ఆలో చనలతో పాటు సకల కళల లో ప్రావీణ్యం నైపుణ్యాలను సాధించి వారి భవిష్యత్ జీవి తాలలో ఉన్నత స్థానాలను పొందెందు కు కావాలసిన సం గీత నృత్య వాయిద్యాల శిక్ష ణా తర గతుల ద్వారా విద్య ను అందించే సంస్థలుగా తీర్చి దిద్దే పద్ధతి లో ప్రతి జిల్లాలో డివిజన్ల వారిగా ఏర్పాటు చే శారు.ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం లో నేడు అవి కేవలం10 బాల భ వన్లు 9 బాల కేంద్రాలు మిగి లాయి. కళా నైపుణ్యాలను కలిగిన టీ చర్లు గురువులు సిబ్బంది లేక శిక్షణా తరగతులు నిర్వ హిం చే అధికార వ్యవస్థ నిర్లక్ష్యం వల్ల నిర్జీవంగా మారి పోయా యిరాష్ట్ర విద్యా శాఖ ఆధీనం లో అవి కళా విహీనంగా మారి గుది బండలుగా మారడం పసి పిల్లలను భావి భారత నిర్మాతలుగా మార్చాలని కల లు కనీ నాడు ఆశించి ఏర్పా టు చేసిన చాచా నెహ్రూ గారి ఆశయాల కు తిలోదకాలు ఇ స్తున్న నేటి కాంగ్రెస్ పాలకుల ప్రభుత్వాలు ఆయన పార్టీకి చెందిన వారే కావడం గమ నా ర్హంతక్షణ మే తెలంగాణ రాష్ట్రం లో ఉన్నత ఆశయాలు ఆశిం చి ఏర్పాటు చెసిన జవహర్ బాల భవన్ సంస్థలు సంఖ్య ను పెంచి కళా నైపుణ్యం కలి గిన కళా కారులను శిక్షణా గురు వులను, తగినంత సి బ్బం దిని నియమించి పునరు జ్జీవింప చేయాలని తెలంగా ణ జానపద సకల కళల పరి రక్షణ జేఏసీడిమాండ్ చేస్తుంది.

## భారతీయ జనతా మజ్దూర్ సెల్, హైదరాబాద్ అధ్యక్షులుగా శ్రీదేవి






**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 25:** భారతీయ జనతా మజ్దూర్ సెల్ హైదరాబాద్ నగర అధ్యక్షులుగా శ్రీమతి. శ్రీదేవి రమేష్ తో జాతీయ చైర్మన్ . బిశ్వప్రియ రాయ్ చౌదరి . అర్నాబ్ ఛటర్జీ ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీదేవి రమేష్ మానవ విలువల్లో పొందాక విద్యలో ముఖ్యపాత్ర పోషించి 8 సంవత్సరాల అనుభవంతో బాగోగులు చూసుకుంటూ ప్రతియొక్క కుటుంబంలో మహిళలు, పిల్లల అభ్యున్నతికి, కనీస అవసరాల తోడ్పాటుకు విశేష కృషిని గుర్తించి విశాఖపట్నం నుంచి హైద్రాబాద్ కు డైరెక్టర్ గా పదోన్నతి పొంది గావించారు. హైద్రాబాద్ లోని కార్మిక, శ్రామిక, కర్షక వర్గానికి మంచి చేయాలనే సదుద్దేశ్యంతో ఆవిడ చేసిన విశేషమైన శ్రమను గుర్తించి "భారతీయ జనతా మజ్దూర్ సెల్" ట్రేడ్ యూనియన్ విభాగం హైదరాబాద్ నగర అధ్యక్షులుగా నియమించడం జరిగింది...

## ఢిల్లీలో జాతీయ విద్యా సదస్సు
# తెలంగాణ ప్రతినిధుల భాగస్వామ్యం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** దేశ విద్యా విధానానికి దిశానిర్దేశం చేసే గుణాత్మక చర్చలకు వేదికగా "**Education: Philosophy, Policy and Practice** (విద్య: తత్వం, విధానం మరియు ఆచరణ) పేరిట జాతీయ స్థాయి సదస్సు జూన్ 27 నుండి 29 వరకు న్యూ ఢిల్లీలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ, హౌజ్ ఖాస్లో నిర్వహించబడ నుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రఖ్యాత పబ్లిక్ పాలసీ సంస్థ సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ నిర్వహిస్తోంది. ఈ జాతీయ సదస్సులో దేశవ్యాప్తంగా ప్రముఖ విద్యావేత్తలు, విద్యా విధాన రూపకర్తలు, శాస్త్రవేత్తలు, పాఠశాల వ్యవస్థాపకులు మరియు ప్రైవేట్ విద్యా రంగ నాయకులు పాల్గొనబోతున్నారు. తెలంగాణ నుండి గౌరవప్రదమైన ప్రతినిధులు ఈ ప్రఖ్యాత సదస్సులో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతినిధ్యం వహిస్తూ పాల్గొనబోయే ముఖ్య వ్యక్తులు: సదుల మధుసూదన్ రాష్ట్ర అధ్యక్షులు ట్రస్మా(తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్). తెలంగాణలో ప్రైవేట్ పాఠశాలల హక్కుల కోసం పోరాడుతున్న ప్రముఖ విద్యావేత్త.డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి జాతీయ సలహాదారు - ట్రస్మా, రాష్ట్ర ఉపాధ్యక్షులు – తెలంగాణ RLD, చైర్మన్ – లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ గ్రూప్, హైదరాబాద్. ప్రఖ్యాత విద్యావేత్త, పర్యావరణవేత్త సమగ్ర విద్యా సంస్కరణల పట్ల విశిష్ట దృష్టితో పనిచేస్తున్న నాయకుడు."విద్య అనేది మార్కులకు పరిమితం కాదు – అది జీవన నైపుణ్యాలు, ఆలోచన సామర్థ్యం మరియు సామాజిక బాధ్యతల పెంపకం" అని డా. గోపాల్ రెడ్డి అభిప్రాయపడా రు. "ఈ సదస్సు ద్వారా తెలంగాణలో జరుగుతున్న విద్యా ప్రయోగాలను దేశవ్యాప్తంగా పంచుకునే అవకాశం లభిస్తుంది" అని ఆయన అన్నారు.

సదుల మధుసూదన్ మాట్లాడుతూ ట్రస్మా ప్రైవేట్ పాఠశాలల స్వరం కావాలనే లక్ష్యంతో పని చేస్తోంది. విధానం పుస్తకాల్లో ఉండకుండానే, పాఠశాల గదుల్లో అమలవ్వాలి. ఈ చర్చల ద్వారా దాని మార్గం సుశుభ్రంగా ఏర్పడుతుంది" అని పేర్కొన్నారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు**

ఈ సదస్సులో చర్చకు వచ్చే ప్రధాన అంశాలు:

పిల్లల హక్కులు మరియు రాజకీయ తత్వం

పాఠశాల విద్యలో వికేంద్రీకరణ

ప్రభుత్వం పాత్ర– విద్య

పర్యవేక్షణ మరియు పాఠశాల నియంత్రణ

యూనివర్సల్ స్కూలింగ్ నుండి యూనివర్సల్ లెర్నింగ్ దిశగా మార్పు

ప్రఖ్యాత గ్రంథాల నుండి జేమ్స్ టూలీ మరియు లాంట్ ప్రిచెట్ రచనలపై విశ్లేషణ



దేశవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తల సమాగమం

ఈ సదస్సులో భారతదేశం నలుమూలల నుండి విద్యా రంగ ప్రముఖులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు, కేంద్ర రాష్ట్ర విద్యా సలహాదారులు పాల్గొనబోతున్నారు. ఇది ఒక విజ్ఞాన వేదికగా మారబోతోంది, అందులో తెలంగాణ ప్రతినిధుల భాగస్వామ్యం గర్వించదగినది.

లోటస్ ల్యాప్ ట్రస్మా, మిషన్

ఈ సందర్భంగా ట్రస్మా, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ తరఫున:

నైపుణ్యాధారిత విద్యా విధానాలు

పర్యావరణం ఆధారిత విద్యా నమూనాలు

తక్కువ ఖర్చుతో ఉత్తమ విద్య అందించే విధానాలు

బోధకుల శిక్షణ – విద్యార్థి నైపుణ్యాభివృద్ధి

వంటి అంశాలపై ప్రదర్శనలు చేయనున్నారు.

# రైతు ఖాతాలో రైతు భరోసా

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం
### ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి జూన్ 25.**శంషాబాద్ మండలంలోని పాలమకుల్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన శంషాబాద్ మండల్ కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి తన్వి రాజు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో తన్వి రాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం రైతు భరోసా ప్రతి ఒక రైతు ఖాతాలో నిధులు పంపడం ఎంతో సంతోషమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కనుక ప్రజల కోసం రైతుల కోసం ఆలోచించే ప్రభుత్వం రాబోయే రోజులలో ప్రభుత్వం ప్రజల కోసమే పోరాడి ప్రజల సంక్షేమ కోసం పోరాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీరటి తన్వి రాజు తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



చంద్రారెడ్డి నీరటి రాజు, రవి నాయక్ సత్యానంద్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్ ప్రభాకర్ యాదవ్ గుడాల కృష్ణ మాజీ ఉప సర్పంచ్ మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి శేఖర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ ఆనంద్ మహేందర తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ - జూన్ 25:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగాకలిసిపుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్నూరు కాపు సంఘం రాష్ట, జిల్లా స్థాయిలో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బోరుబావి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కుంట సిద్ధిరాములు, జంగిటి రవి, మీడియా సెక్రెటరీ – సాయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పందిరి యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి అప్పాల శేఖర్, రాష్ట్ర కమిటీ మెంబర్ సీహెచ్. శ్రీనివాస్, ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు నాగరాజు, గ్రామ ప్రెసిడెంట్ మంత్రి రఘు, గ్రామ కమిటీ సభ్యులు హనుమంతు జనార్ధన్, గ్రామ ప్రధాన కార్యదర్శి చర్మ శ్రీకాంత్, షాపూర్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు చంద్రగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి: రాజా రామ్ యాదవ్




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 25:**ఈనెల 30న జరిగే యాదవుల బహిరంగ సభను జయప్రదం చేయాలని బిసి యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ కోరారు బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు గొల్ల కురుమలకు మూడు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు గొర్లకు లోన్లు ఇవ్వాలని ఆయన కోరారు యాదవులు అంటే సమాజంలో కాంగ్రెస్ పార్టీ చిన్నచూపు చూస్తుందని ఆయన విమర్శించారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను అమలు చేయాలని ఆయన కోరారు యాదవ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవులకు గౌరవించడం లేదని ఒక మంత్రి పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే రోజు వచ్చిందని ఆయన విమర్శించారు ముఖ్యమంత్రి తీరు మారకుంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో గుణపాఠం చెప్తావని ఆయన హెచ్చరించారు యాదవులను మంత్రి పదవి ఇవ్వకుండా ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు ఈ సమావేశంలో యాదవ సంఘం జేఏసీ చైర్మన్ పలువురు సభ్యులు తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా పోస్టర్ను ఆవిష్కరించారు.

## మరకత లక్ష్మీ గణపతి దేవాలయం భూదాన యజ్ఞంలో పాల్గొని అభివృద్ధికి చేయూతనివ్వండి

### దేవాలయ నిర్వాహకులు డాక్టర్ సత్యనారాయణ శాస్త్రి





**అల్వాల్, నవ భూమి ప్రతినిధి, జూన్ 25:**మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజిగూడలో శుభ బుధవారం అమావాస్య శ్రీవారికి ప్రత్యేక హోమం నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ సత్యనారాయణ శాస్త్రి . ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి నీ చేపట్టే ప్రయత్నంలో భూదాన యజ్ఞం లో పాల్గొని అభివృద్ధికి చేయూత ఇవ్వాలని భక్తులను కోరారు అన్నం పరబ్రహ్మ స్వరూపమని మరకత శ్రీ లక్ష్మీ గణపతి అన్న ప్రసాదం ట్రస్టు ద్వారా ప్రతిరోజు దేవాలయంలో మరియు రైల్వే స్టేషన్ చిలకలగూడ చౌరస్తా అన్న ప్రసాద వితరణ జరుగుతుందని భక్తులు అన్న ప్రసాద విరాళాలు ఇవ్వవచ్చని ఆయన తెలియపరిచారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## బురాని హౌసింగ్ సొసైటీలో మొహరం వేడుకల ఏర్పాట్ల పరిశీలన





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 25:**మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి వెంకటాపురం డివిజన్ లోని బురాన్ హౌసింగ్ సొసైటీలో మొహరం పండుగ ఏర్పాట్లు అనిల్ కిషోర్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. విద్యుత్ అధికారులు స్ట్రీట్ లైట్స్ శానిటేషన్ మొదలగు ఏర్పాట్లు గురించి కమిటీ సభ్యులతో ఆరా తీశారు కమిటీ సభ్యులు హమ్మర్ యూసఫ్ మూర్తజ మునీర్ ఆఫీస్ స్థానిక నాయకులు సయ్యద్ మోసిన్ డోలి రమేష్ ప్రభాకర్ లడ్డు శేఖర్ పవన్ రామ్ కి కూకట్పల్లి జోన్ అధికారి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు

**ఎంపీ వద్దిరాజు**

# 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే


**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 25:** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో వెనుకబడిన కులాల వారికి 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థలకు వచ్చే 3 నెలల లోగా ఎన్నికలు జరిపించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఎంపీ రవిచంద్ర స్వాగతించారు.కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకిచ్చిన హామీ మేరకు ఈ ఎన్నికల నుంచే 42%రిజర్వేషన్స్ అమలులోకి తేవాలని, ఇందుకోసం తమ పార్టీ పోరాటాన్ని సాగిస్తుందన్నారు.కులగణన సందర్భంగా పాలకులు ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పిదాలను బీఆర్ఎస్ సభలు,సమావేశాలలో ఎత్తిచూపి ఎండగట్టడాన్ని తన ప్రకటనలో ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా కూడా బీసీ కులాలు ఆనాటి నుంచి ఈనాటి వరకు అన్ని రంగాలలో వెనుకబడి ఉండడానికి కాంగ్రెస్ పాలకులే ముఖ్య కారకులని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 ఏండ్ల పాలనలో బీసీలకు సముచిత గౌరవం లభించిందన్నారు.అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, శాసనమండలి ఛైర్మన్ గా స్వామిగౌడ్, ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్, హైదరాబాద్ మహానగర మేయర్ గా బొంతు రాంమోహన్ తదితర నాయకులకు ఉన్నత పదవులిచ్చి..కేశవరావు,బండా ప్రకాష్,డీ.శ్రీనివాసుతో పాటు తనను రాజ్యసభకు పంపి గౌరవించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే ఎస్సీ కులాల వర్గీకరణకు అనుకూలంగా,బీసీలు,మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలుపర్చాల్సిందిగా తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించిన విషయాన్ని ఎంపీ రవిచంద్ర మరోసారి గుర్తు చేశారు.అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి పోరాడడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగివచ్చి 42 శాతం రిజర్వేషన్స్ కోసం అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు.కేవలం తీర్మానాలతోనే సరిపెట్టకుండా, వాటిని అమలు చేయించాల్సిన అసలు సమయమిప్పుడు ఆసన్నమైనదని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పంచాయతీరాజ్, మునిసిపల్ ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో కూడా 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు, ఆ పార్టీ జాతీయ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని,అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకుపోవాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.42శాతం రిజర్వేషన్స్ అమలునకు బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని,పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బీసీల పక్షాన సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# ప్రజాబాంధవులు మా నాయకులు

■ **బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ - జూన్ 25:(నవభూమి ప్రతినిధి)**గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన జి.తిరుపతి రావు (70), 129 - సూరారం డివిజన్ షాపూర్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన సి.దేవి చరణ్ (18), 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ జి.సంతోషి (38) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 7.00 లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు జి.తిరుపతి రావు (3.00 లక్షలు), సి.దేవి చరణ్ (2.00 లక్షలు), జి.సంతోషి (2.00 లక్షలు) రూపాయలను



ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్వోసీ మంజూరు చేయించగా ఈరోజు ఆయా డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా ముగ్గురు లబ్ధిదారులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పేద ప్రజల బాంధవులు మా నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అని అన్నారు. అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసిసదుపాయాన్నివినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నార్లకంటి శ్యామ్, లక్ష్మణ్, కుంట వేణు, విజయ్ హరీష్ , శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజీలలో డొనేషన్‌ల పేరుతో జరుగుతున్న దోపిడిని ప్రభుత్వం అరికట్టాలి: నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్



**కుత్బుల్లాపూర్ - జూన్ 25: (నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలలో దాదాపు 80% పైగా మేడ్చల్ జిల్లా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోనే ఉన్నాయి ఇంజనీరింగ్ విద్యకు కార్పొరేట్ సెక్టార్లో మంచి డిమాండ్ ఉండడం తమ పిల్లలకు ఎడ్యుకేషన్ పూర్తి కాగానే క్యాంపస్ ప్లేస్మెంట్లో ఉద్యోగం వస్తుంది అనే ఆశతో చాలామంది పిల్లల తల్లిదండ్రులు ఇంజనీరింగ్ విద్యపై ఆసక్తి చూపుతున్నారు విద్యార్థుల తల్లిదండ్రులలోని ఈ బలహీనతలను ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యాలు ఆసరాగా చేసుకుని విద్యార్థుల నుంచి మేనేజ్మెంట్ కోటలో ఉన్న సీట్లను ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే దాదాపు 50 రేట్ల అదనంగా బహిరంగంగా అమ్ముకోవడమే కాకుండా నగదు రూపంలోన మాత్రమే డొనేషన్లు ఫీజులు చెల్లించండి అని ఆన్లైన్లో పేమెంట్లను కూడా నిరాకరిస్తూ ల్యాబు, లైబ్రరీ ఇతర ఫీజుల పేరుతోనే అధిక మొత్తంలో ఫీజులను గుంజుతూ వాటికి సంబంధించిన రసీదులను కూడా ఇవ్వడం లేదని సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారనిడొనేషన్ల పేరుతో విద్యార్థుల యొక్క సీట్ల భర్తీ విషయంపై ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడవలసిన హైయర్ ఎడ్యుకేషన్ బోర్డ్ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుంది అలాగే మూడేళ్లకు ఒకసారి పెరిగే ఇంజనీరింగ్ కళాశాల ఫీజులను ప్రవేట్ ఇంజనీర్ కళాశాలకు కొమ్ముకాస్తూ - టి ఏఎఫ్ఆర్ సి లంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ ప్రతిపాదన చేయడం చూస్తే పేద మధ్యతరగతి విద్యార్థులను ఇంజనీరింగ్ విద్యకు దూరం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అదేవిధంగా సమీప ప్రాంతాలలో అనేక ఇంజనీరింగ్ కాలేశాలలు ఉన్నప్పటికీ స్థానిక విద్యార్థులకు ప్రాధాన్యం కూడా ఇవ్వడం లేదని ఇప్పటికైనా కళాశాలల ఫీజులను పెంచకుండా చూడడమే కాకుండా, డొనేషన్ల పేరు మీద విద్యార్థుల యొక్క తల్లిదండ్రులపై అధిక భారం మోపుతూ ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న కళాశాలలను గుర్తించి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాంటి కళాశాలల యొక్క గుర్తింపును వెంటనే రద్దు చేయాలి భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు

## ప్రజలకు ఎప్పుడైనా అందుబాటులో: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూన్ 25:(నవభూమి ప్రతినిధి)**కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన: మాజీ మున్సిపల్ చైర్పపర్సన్ పావని జంగయ్య యాదవ్



**ఘట్కేసర్ - జూన్ 25:(నవభూమి ప్రతినిధి)**మున్సిపల్ 8వ వార్డు లో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మునిసిపల్ 8వ వార్డు లో నిర్మిస్తున్న పనులను స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తోకలిసిపరిశీలించడం జరిగింది అని, రానున్న రోజుల్లో ప్రతి వార్డు లోని వాడ లను అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి తప్పకుండ చేస్తానని తెలుపుతూ సంబంధిత కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యమైన సిమెంట్ వాడాలని సూచిస్తూ పదవి లో ఉన్న లేకున్నా అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ హేమలత గోపాల్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచెందర్ రెడ్డి గ, ఉపాధ్యక్షుడు నాగరాజు నాయకులు గణేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 'శ్రీ వారి పాదాలు' భరతనాట్యం ప్రదర్శన



**ఖైరతాబాద్ జూన్ 25( నవ భూమి ప్రతినిధి)** వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రా బాద్, తెలంగాణ రాష్ట్రం లో శ్రీ వారి పాదాలు భరత్ నాట్యం నృత్య ప్రదర్శన ఘనంగా నిర్వహించారుతెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సహకారంతో. ఈ సందర్భంగా చిన్నారులు ప్రత్యేక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డ్స్ విన్నర్స్ అందజేయడం జరిగింది.అవార్డు గ్రహీతలు , భాగ్యశ్రీ గణిష్క, రిత్వి, అద్రిక, నేంద్రాల, భవాని తదితరులు కు అవార్డ్స్ ప్రధానము చేశారు కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.తల్లిదండ్రులు ధన్యవాదములు తెలియజేసారు.

# దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం




**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి :ఏఐవైఎఫ్‌రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,**

**హైదరాబాద్ - జూన్ 25:(నవభూమి ప్రతినిధి)**భారత దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతయువజనసమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపుణిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను హిమాయత్ నగర్ లోని మక్దూమ్ భవన్ లోని రాజ్ బహదూర్ హాల్ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీతాకట్టుపెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతంఖండించలేదని వారు అన్నారు. భారత పౌరులపై అమెరికాదుర్మార్గంగావ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. "మోదీ అమెరికాసందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు.అందుకే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామని, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘ శ్రేణులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ

# నేడు టీజీ పీజీఈసెట్ 2025 ఫలితాల విడుదల

**కూకట్‌పల్లి, జూన్ 25 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించిన టీజీ పీజీఈసెట్-2025 ఫలితాలను జూన్ 26న మధ్యాహ్నం 3:30 గంటలకు విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకిషన్‌రెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్ ప్రొ. టీ. కిషన్‌కుమార్‌రెడ్డి పాల్గొననున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్), కుకట్‌పల్లిలోని యూనివర్సిటీ పరిపాలన భవనంలోని విజిటర్స్ లౌంజ్‌లో ఈ ఫలితాల విడుదల కార్యక్రమం జరుగనుంది. మధ్యాహ్నం 3:15 గంటలకే ఫలితాలకు సంబంధించిన సీడీని మీడియాకు అందించనున్నారు. ఈ సీడీ లో పరీక్షా ర్యాంకులు, మార్కులు (హాల్‌టికెట్ నంబర్, అభ్యర్థి పేరు, టెస్ట్ పేపర్, మార్కులు, ర్యాంక్, అర్హత స్థితి), ప్రతీ శ్రేణిలో ఉత్తమ ర్యాంకర్ల వివరాలు, హాజరు వివరాలు, సమగ్ర ఫలితాలు ఉంటాయని జేఎన్టీయూ అధికారులు తెలిపారు.

సీడీ పాస్‌వర్డ్ ఫలితాల విడుదల సమయంలో (మ. 3:30 గం.) అందుబాటులో ఉంటుందన్నారు. ఫలితాలను %https://pgecet.tsche.ac.in% వెబ్‌సైట్‌లోనూ ప్రకటించనున్నారు.

# విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి

- **జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి..**
- **పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలి**
- **పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలి**
- **పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలి**
- **విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 25:**హైదరాబాద్: తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని... సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని.. తద్వారా వారి జీవితానికి ధోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్






**మేడ్చల్- జూన్ 25:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు ఇవ్వడానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ గారు విచ్చేసి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్గార్లతో,పాటు మాజీ కార్పొరేటర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పలువురు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు అందజేశారు.ఈ సందర్భంగా మేడ్చల్నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుగుతున్నాయని,మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నాం.బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు,గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1లక్ష25 వేలు,స్లాబ్ పూర్తయిన తర్వాత 1లక్ష75 వేలు,మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారని తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మన నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని,పలు ఇండ్లు నిర్మాణాలుజరుగుతున్నాయని,మిగతా ఇండ్లను కూడాత్వరలోప్రారంభించి పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు,పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి ఇండ్లు రాలేవని,ఇది నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారు ఎవరు ఉన్న వారందరికీ ఇండ్లు కేటాయించడానికి కృషి చేస్తామని తెలిపారు.

## అండర్ గ్రౌండ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గోకారి శ్రీలత సురేష్ గౌడ్





**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి:** బండ్లగూడ జాంగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 18 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ కోరిక శ్రీలత సురేష్ గౌడ్ ఆయన మాట్లాడుతూ బండ్లగూడ 18 వ వార్డులో అభివృద్ధి కోసం మన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎంతో సహాయపడుతున్నాడని అన్నారు బండ్లగూడ డివిజన్లో ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కార్పొరేటర్ గొరికా శ్రీలత సురేష్ అన్నారు.

## మోకాలి చికిత్స చేయించుకున్న పోలే శ్రీకాంత్ ను పరామర్శించిన: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్,





**కుత్బుల్లాపూర్ - జూన్ 25:(నవభూమి ప్రతినిధి)**సుభాష్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ మోకాలి గాయంతో శాస్త్ర చికిత్స చేసుకొన్న శ్రీకాంత్ ని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్సీ శంబిపూర్ రాజ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమలత సురేష్ రెడ్డి , కొలుకుల జగన్మంత్రసత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు సోమేశ్ యాదవ్ , రుద్ర అశోక్ విజయ రామి రెడ్డి ,మంగ స్థానిక నాయకులు చంద్రశేఖర్ లక్ష్మీ పద్మ అడప శేషు గ వెంకటేశ్వరరావు వాజిద్ భాయ్ ప్రకాష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ తెలంగాణ హైకోర్టులో కేసు పెండింగ్ ఉన్నందున కాలేజీ అడ్మిషన్లు ఉద్యోగ నియామకాలు వర్గీకరణ అమలు

■ **మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 25:** తెలంగాణ ప్రభుత్వం గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు సూచనలను సమగ్రంగా పరిశీలించకుండా ఉమ్మడి రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన వర్గీకరణ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి ఎమ్మరిటికల్ డేటా చేయలేదు సుప్రీమ్ కోర్టు తీర్పును అనుసరించి అన్ని విషయాలు పరిగణలోకి తీసుకోకుండా దేశంలో మేమే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ చేశాము అని గొప్పలు చెప్పుకోవడానికి తొందరపడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగం విరుద్ధమని భావించి మాల మహానాడు మరియు షెడ్యూల్ కులాల హక్కుల పోరం తరఫున తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. ఒ10వ తేదీ జూన్ న మూడవ వాయిదా తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖల చేయలేదు. కేసు పెండింగ్ లో ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తొందరపడి కాలేజీ అడ్మిషన్లు ఉద్యోగాల నియామకలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయరాదని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది



తల్లమల్ల హసేన్ నేడు పత్రిక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారుఈ పత్రిక ప్రకటన లో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతి రావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య బండి అశోక్ మంచాల వెంకటస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతెటి వీరభద్రం కామర్ల జానయ్య రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య బేగరి శివరాజ్ మన్నే కృష్ణయ్య వెలుతురు సదానందం బంజ భూమన్న గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండ వరప్రసాదరావు ప్రధాన కార్యదర్శి బొల్లు సత్యం మాల మహానాడు ఉద్యోగ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి జి నర్సింగరావు రాష్ట్ర నాయకులు కట్ట దుర్గాప్రసాద్ సంద యాదయ్య ఇట్టమల్ల బెంజిమెన్ పిడతల శీను కామర్ల ప్రవీణ్ ఇట్టమల్ల శ్రీనివాసరావు ఈసారపు కృష్ణమూర్తి ఏడిండ్ల అశోక్ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు దండు రాజు బోయిల అఖిల్ మెట్టు వెంకటేశ్వర్లు తర్ల రమేష్ నీలగిరి రాజు సామ రాజు బేగరీ గాలయ్య మెట్టు వెంకటేశ్వర్లు గుమ్మడి కనక రాజు మేదరి నర్సింగరావు నామ వేణు గాజుల నరసయ్య తదితరులు ఉన్నారు

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన బీసి కులాల అసోసియేషన్ సభ్యులు





**కుత్బుల్లాపూర్ - జూన్ 25:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఈ రోజు 26ం1 ఉపకులాలఅసోసియేషన్ సభ్యులు కలిశారు.తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసి జాబితా నుండి తొలగించిన 26ం1 ఉప కులాలను మళ్ళీ బీసి జాబితాలో చేర్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి బీసీ జాబితాలో చేర్చేలా కృషి చెయ్యాలని ఆ ఉపకులాల అసోసియేషన్ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని కోరడం జరిగింది..అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు కూడ ఈ సమావేశంలో పాల్గొని గత బీఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో కలిసి ఈ సమస్యలు పట్ల వివరిస్తాం అన్నారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 26ం1 ఉప కులాలను బీసీ జాబితా నుండి తొలగించి తీవ్ర అన్యాయం చేసిందాన్నారు.. 2014 నుండి ఆ కులాల కుటుంబల విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో 11 సంవత్సరాలు కోల్పోయిన రిజర్వేషన్ బాధ్యత వహించాల్సింది ఎవరని ప్రశ్నించారు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన ప్రకారం,ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన మాట నిలపెడుతారని.. ఈ సమస్య పట్ల ముఖ్యమంత్రి గారితో కలిసి మాట్లాడి న్యాయం జరుగేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.అణగారిన వర్గాల ఆపద్బాంధవుడు, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఇచ్చిన మాట కోసం బీసీ ప్రజల అభ్యున్నతి కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల, జన గణన చేసిన మొట్టమొదటి నాయకుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గుర్తుచేశారు..ఈ కార్యక్రమంలో ఉపకుల అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## క్తదాన శిబిరంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ -నవ భూమి:** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు సంభు పాండు గుప్త ఆధ్వర్యంలో ఐవిఎఫ్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న రక్తదానం గొప్పది అని ఆయన అన్నారు.రక్తదానం చేయటం నిర్జీవమవుతున్న మనిషికి జీవాన్ని,జీవితాన్ని దానం చేసినట్లే అని రక్తదానం చేద్దాం మానవత్వాన్ని చాటుకుందాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీశివ శంకర మహా మాయి దేవాలయంలో

# మహా మాయి దేవి విశేషపూజలు

**అన్న ప్రసాద వితరణ**



**ఉప్పల్ -నవభూమి:**శ్రీశివ శంకర మహా మాయి దేవాలయం,ఉప్పల్ లో జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు,అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత



చారి,రాష్ట్ర విశ్వకర్మ,విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన చైర్మన్ శ్రీలలుకోట వెంకట చారి,కుందరం గణేష్ చారి రాష్ట్ర బి.సి. కులాల చైర్మన్,గోంగూలూరి శ్రీనివాస్ శర్మ,చింతోజు శ్రీనివాస్ చారి,ఉప్పోజి రాజగోపాల్ చారి,విజయ్,చోల్లేటి బ్రహ్మ చారి,శ్రీనివాన్,శ్రీధర్,పాలేర్ల గోపి,శ్రీనివాస్,రాజ మల్లేష్ చారి,బజార్ జగనాథ్ గౌడ్,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,ప్రవేశ్ సింగ్,మీనాంపల్లి బాలకృష్ణ,చిన్నం రాజు,ఏసురి యాదగిరి, బొమ్మగోని దాస్ గౌడ్,బుత్కూరి సాయి గౌడ్,మందుముల అంజిరెడ్డి, దాసోజు ప్రవీణ్,కృష్ణ రెడ్డి,మారనేని ఫనేంధర్, మామిల్ల బాలరాజ్,గుండాల అనిల్ రెడ్డి,ముదిగొండ జగన్,నర్సింహా చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,నాని నాగరాజు,దువ్వాలా రమేష్, తురాయి దాస్,మహేష్,జగన్,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్,సంతోష్,బంటి,శ్రీను,భూత్కూరి సాయి గౌడ్,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

### దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న

# నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం

- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

**ఉప్పల్ -నవభూమి:** భారత దేశ ప్రయోజనాలను,ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపుణిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను హిమాయత్ నగర్ లోని మక్ధూమ్ భవన్ లోని రాజ్ బహదూర్ హాల్ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతం ఖండించలేదని వారు అన్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని




గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. "మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు.హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్'వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు.ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు.మోడీ,ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు.అందుకే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామని,రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘ శ్రేణులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్,శ్రీమాన్,రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

# రేపు ఉప్పల్ సివిల్ సప్లై ఆఫీసు ముందు ధర్నా



**ఉప్పల్ -నవ భూమి:**ఉప్పల్ ఆఫీసు యందు ఉప్పల్ సిపిఎం పార్టీ సర్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో రేషన్ కార్డులు నిజమైన లబ్ధిదారులకు అందటం లేదని పైరవీ కారులకు,దళారుల అవినీతిని అరికట్టాలని సివిల్ సప్లై అధికారులను డిమాండ్ చేశారు,రేషన్ కార్డులు రేషన్ షాపులలో రేషన్ సరుకులను సక్రమంగా అందజేయాలని తదితర సమస్యలపై ఈనెల 27 ఉదయం 10 గంటలకు ఉప్పల్ సివిల్ సప్లై ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, కావున ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని సర్కిల్ కమిటీ తెలియజేశారు,ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జే,చంద్రశేఖర్,ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే,వెంకన్న,సర్కిల్ కమిటీ సభ్యులు ఎస్, నాగరాజు,ఎండి గౌస్,పద్మ, పెద్ద స్వామి,ఉపేందర్ జె,శేషు,భీష్మ, చారి పాల్గొన్నారు,

## శ్రీ కట్ట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి జూన్ 25 (నవభూమి ప్రతినిధి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 124వ డివిజన్ షంషీగూడ వద్ద ఉన్న అంబీర్ చెరువు సమీపంలోని శ్రీ కట్ట మైసమ్మ ఆలయాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు మంగళవారం సందర్శించారు. రానున్న ఆషాఢ మాస బోనాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఆలయంలో శుభ్రత, భద్రతతో పాటు జలసౌకర్యం, పార్కింగ్ వంటి సౌకర్యాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే మాత్రమే భక్తులకు మెరుగైన సౌకర్యాలను అందజేయగలుగుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నీరెటి లక్ష్మణ్ ముధిరాజ్, జోగిపేట శ్రీనివాస్ ముధిరాజ్, కసాని బలరాజ్ ముధిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వన దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ - జూన్ 25:(నవభూమి ప్రతినిధి)**ఏడుపాయల దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులుఆశీర్వచనంతీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, పోలీస్ గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామంతపూర్ మ్యాట్రిక్స్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేతాజీ నగర్‌కి చెందిన చాంద్ పాషా తండ్రి షేక్ ఆఫ్సర్ మీయాని పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

ఉప్పల్-నవభూమి



చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నవీన్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన స్టోర్‌ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు,వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ -నవభూమి:

## సమత నగర్‌లో నూతన బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభం

### హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, పీఏసీ చైర్మన్ గాంధీ, దేశపతి శ్రీనివాస్, బండి రమేష్‌లు






**కూకట్‌పల్లి, జూన్ 25 (నవభూమి ప్రతినిధి):** హైదర్‌నగర్ డివిజన్‌లోని సమతనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఎస్ ఎల్ వి ప్రో బ్యాడ్మింటన్ అకాడమీని శనివారం రోజు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నేత బండి రమేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ...అన్ని ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ బ్యాడ్మింటన్ అకాడమీ సమీప ప్రాంతాల క్రీడాభిమానులకు, యువ క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. క్రీడలు విద్యతోపాటు విద్యార్థులలోని ప్రతిభను వెలికితీయడంలో సహకరిస్తాయని, పిల్లలు చదువు మాత్రమే కాకుండా క్రీడలలోను రాణిస్తేనే మంచి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవ భూమి:** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజి కాలనీ,విద్యా మారుతి నగర్ లో పర్యటించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌలు జన్మదిన వేడుకల్లో రాధాకృష్ణ




**ఉప్పల్, నవభూమి జూన్ 25:** వి ఎస్ టి కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ, ఐ ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ డి పౌలు పుట్టినరోజు వేడుకలకు హాజరైన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి పౌలుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆయురారోగ్యాలతో ప్రజా సేవకు అంకితం అవ్వాలని ఆకాంక్షిచిన రాధాకృష్ణ. వి ఎస్ టి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలోశ్రీనివాస్ యాదవ్, మామిడాల రాజి రెడ్డి, లోకేందర్ రెడ్డి, సాయి ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్



**ఉప్పల్-నవభూమి:** మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.రామంతపూర్ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రథమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి,బ్యాచ్ లను ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్,ప్లేట్లు, అందజేశారు.అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రథమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి,బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగాపై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో మానవాళికి ముప్పు

### పఠాన్ చెరు డిఎస్పి ప్రభాకర్



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి:** మత్తు పదార్థాలవల్ల మానవాళికి పెనుముప్పు పొంచివుందని మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతియొక్కరు సైనికుల్లా పనిచేయాలని పఠాన్ చెరు డిఎస్పి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా బొల్లారంలోని సూర్యదేవరా ఫంక్షన్ హాల్లో ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే దుష్ఫలితాల గురించి పఠాన్ చెరు డిఎస్పి ప్రభాకర్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్లకు, పరిశ్రమ వర్గాలకు, పలు సేవా సంస్థలు, పాఠశాలలకు చెందిన వ్యక్తులతో నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అవగహనా కల్పించారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మరియు సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డిఎస్పి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు బానిసను కామని,మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకుండా భాద్యతగల పౌరులుగా ఉంటామని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతియొక్కరితో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ దశరథ,కృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది, వివిధ రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్లు, పలు సేవా సంస్థల ప్రతినిధులు, పాఠశాలల కరెస్పాండెంట్లు, పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## రైతు భరోసా పొందిన పఠాన్ చెరు రైతులు... జిన్నారంలో రైతుల సంబరాలు

- ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ రైతులకు రైతు భరోసా అందించాం
- తెలంగాణ ప్రభుత్వానికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపిన "కాట"

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు విజయవంతంగా జమ కావడాన్ని పురస్కరించుకుని, జిన్నారం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాలభిషేకం చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమణి, ఇచ్చిన మాట ప్రకారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు రైతు భరోసా నిధులు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కెఎస్జి యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






# జేఎన్టీయూహెచ్‌లో ఇంజనీరింగ్ కోర్సులపై అవగాహన సదస్సు

- విద్యార్థుల భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసిన కార్యక్రమం
- హాజరైన ఉన్నత విద్యామండలి చైర్మన్, యూనివర్సిటీ ఉపకులపతి, రిజిస్ట్రార్, రెక్టర్‌లు
- విద్యార్థులు కేవలం అభ్యాసకులు కాదు, వారు దేశ భవిష్యత్తు
- ఇంజనీరింగ్ విద్యను ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లేందుకు నూతన సాంకేతికతలపై అవగాహన పెంచుకోవాలి
- ఓపెన్ హౌస్ కేవలం అవగాహనకే కాక, ప్రాముఖ్యత కలిగిన కౌన్సెలింగ్ వేదిక





**కూకట్‌పల్లి, జూన్ 21, నవభూమి ప్రతినిధి :** టీఎస్ఈఏపీసెట్ 2025ను పురస్కరించుకొని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్), తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఓపెన్ హౌస్, అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లోని జేఎన్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం అభ్యాసకులు కాదని, వారు దేశ భవిష్యత్తు అన్నారు. 65 శాతం భారతీయులు 35 ఏళ్లలోపువారే కావడంతో, యువత అభివృద్ధికి బలమైన ఆయుధమన్నారు. ఏఐ, డ్రోన్స్, బ్లాక్‌చైన్ వంటి రంగాల్లో నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. కంప్యూటర్ సైన్స్ వంటి కొన్నిపరిశ్రమల్లో ఇప్పటికే సంతృప్తికరమైన ఉద్యోగాలు తగ్గుతున్నాయని, కోర్ బ్రాంచ్‌ల వైపు దృష్టి సారించాలని తెలిపారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఇంజినీరింగ్ విద్యను ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లేందుకు విద్యార్థులు నూతన సాంకేతికతలపై అవగాహన పెంచుకోవాలన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఏఐ, ఇండస్ట్రీ 4.0, సస్టెయినబిలిటీ వంటి రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని తెలియజేశారు.

రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఈ ఓపెన్ హౌస్ కేవలం అవగాహనకే కాక, తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రాముఖ్యత కలిగిన కౌన్సెలింగ్ వేదికన్నారు. కోర్ విభాగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించి, స్వదేశీ సాంకేతికత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. తొలుత ప్రారంభ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఈసీఈ, సిఎస్ఈ, బయోటెక్, ఎన్విరాన్‌మెంటల్, కెమికల్ వంటి విభాగాల్లో విశ్వవిద్యాలయానికి ఉన్న మౌలిక వసతులు, పరిశోధనా శక్తి విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు వేసేలా ఉంటాయని తెలిపారు.

**ఇంటరాక్టివ్ సెషన్, ఓపెన్ హౌస్ ఆకట్టుకున్నాయి...**

అతిథుల ప్రసంగాల అనంతరం జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, విభాగాధిపతులు, పరిశ్రమ నిపుణులతో ప్రత్యక్షంగా చర్చించి సందేహ నివృత్తి చేసుకున్నారు. ఈ సెషన్‌ను ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, జేఎన్టీయూహెచ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి, క్యాంప్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ సమన్వయం చేశారు. అదేవిధంగా భారత నౌకాశ్రయ రంగంలో మారీటైం ఇండియా విజన్ 2030 ద్వారా లక్షల ఉద్యోగావకాశాలు, కోట్లాది పెట్టుబడులు ఏర్పడనున్నాయని, 100కి పైగా కొత్త ఎయిర్‌పోర్టుల అవసరం తలెత్తుతోందని వివరించారు. విద్యార్థులు ఉద్యోగార్థులుగా కాక, ఉద్యోగదాతలుగా ఎదగాలని వారు పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన అనంతరం విభాగాల వారీగా ఓపెన్ హౌస్ నిర్వహించారు.

ల్యాబ్స్, అధ్యాపక వర్గం, పరిశోధన కేంద్రాలను పరిశీలించి విద్యార్థులు మౌలిక వసతులపై నేరుగా అవగాహన పొందారు. విద్యార్థులకు భవిష్యత్‌కు మార్గదర్శిఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యపై స్పష్టత కలుగగా, కోర్ విభాగాల ప్రాధాన్యత పట్ల అవగాహన పెరిగింది. నూతన విద్యా విధానానికి అనుగుణంగా సమర్థవంతమైన దిశలో విద్యార్థులు తమ విద్యా ఎంపికలను కొనసాగించేందుకు ఈ ఓపెన్ హౌస్ ఒక స్ఫూర్తిదాయక వేదికగా నిలిచింది.రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, ఇంజినీరింగ్ ప్రవేశాలపై, కోర్ బ్రాంచ్‌ల ప్రాధాన్యతపై సమగ్ర అవగాహన పొందారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా

పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి రైతుకు రైతు భరోసా అందించాం

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:**పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి రైతు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని.. అర్హులైన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు అందించడంలో కీలక పాత్ర పోషించిన పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా నిధులు విడుదలైన సందర్భంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు నిధులు విడుదల కాకపోవడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లి.. నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ రైతాంగానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, మతిన్, మల్లేష్ యాదవ్, విఠల్ రెడ్డి, మాధవ రెడ్డి, బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉన్నత విద్య అవకాశాలు

- శ్రీదత్త విద్యాసంస్థల చైర్మన్ పాండురంగారెడ్డి
- విద్యాసంస్థలలో ఘనంగా ప్లేస్మెంట్ అచీవర్స్ డే







**ఇబ్రహీంపట్నం, జూన్ 21 (నవభూమి ప్రతినిధి):** సాంకేతిక నైపుణ్యంతోనే విద్యార్థులు ఉన్నత విద్య అవకాశాలు పొందగలుగుతారని శ్రీదత్త విద్యాసంస్థల చైర్మన్ జీ పాండురంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ శ్రీదత్త విద్యాసంస్థల్లో 2024-25 విద్యా సంవత్సరం ఉత్తీర్ణత పొంది, క్యాంపస్ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు ఆచివర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీదత్త విద్యాసంస్థల చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన సాంకేతిక విద్యతోపాటు అత్యాధునిక టెక్నాలజీలో శిక్షణ ఇస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులకు వంద శాతం ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. క్యాంపస్ ప్లేస్మెంట్లో 46 బహుళ జాతీయ కంపెనీలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగాలను కల్పించినట్లు వివరించారు. గత రెండు సంవత్సరాల నుంచి ఇంజనీరింగ్ విద్యార్థులకు వంద శాతం ఉద్యోగ నియామకాలు కల్పించడంతో పాటు అత్యధికంగా రూ. 24 లక్షల పారితోషకం విద్యార్థులు పొందారని తెలిపారు. శ్రీదత్త విద్యా సంస్థలు నాణ్యమైన విద్యతో పాటు సామాజిక విషయాల పట్ల అవగాహన కల్పిస్తూ సమాజానికి, దేశాభివృద్ధికి ఉపయోగపడేలా ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. టెక్ మహీంద్రా హెచ్ఆర్ మేనేజర్ రవిచంద్ర, కాగ్నిజెంట్ క్యాంపస్ ప్లేస్మెంట్ మేనేజర్ అభిషేక్ లు విద్యార్థులకు ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడే మెలకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ త్త విద్యాసంస్థల వైస్ చైర్మన్ విభవ్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ దేవేంద్ర విక్రమ్ రెడ్డి, అకాడమిక్ డీన్ వెంకట అచ్యుత రావు, ప్రిన్సిపాల్ సెంథిల్ కుమార్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి లక్ష 50 వేల రూపాయల విరాళం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని.. నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి బుధవారం సాయంత్రం పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు.. ఎమ్మెల్యే జీఎంఆర్ ఒక లక్ష 50 వేల రూపాయల సొంత నిధులను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ పరిధిలో సొంత నిధులతో ఆలయాలు నిర్మించడంతోపాటు.. ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొందించేలా మసీదులు, ఆశిరా?నాలు, చర్చీలు నిర్మించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపాలిటీలతో సమగ్ర అభివృద్ధి

## పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి :శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పరచడం ద్వారా.. సమగ్ర అభివృద్ధితోపాటు భవిష్యత్తు తరాలకు మెరుగైన పరిపాలన అందించడం సాధ్యమవుతుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పటాన్ చెరు మండల పరిధిలోని ఇంద్రేశం కేంద్రంగా నూతన మున్సిపాలిటీగా ఏర్పరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా.. ఇంద్రేశం గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద ఎత్తున కాలనీలు ఏర్పడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేయడం జరుగుతోందని తెలిపారు.

ఈ నేపథ్యంలోనే ఇటీవల గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్ తో పాటు నూతనంగా ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీల ద్వారా పరిపాలన వికేంద్రీకరణ జరగడంతో పాటు.. అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడం జరుగుతుందని తెలిపారు.

ప్రతి మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలు ఏర్పాటయితే పన్నుల భారం పెరుగుతుందని ప్రజలు అపోహలకు గురికావద్దని కోరారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్రేశం గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, శివారెడ్డి, హరినారాయణ గౌడ్, నరసింహా రెడ్డి, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించండి : బన్నాల

### జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన చిల్కానగర్ కార్పొరేటర్



**ఉప్పల్, నవభూమి, జూన్ 25:**చిల్కానగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి వినతిపత్రం సమర్పించిన స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్. చిల్కానగర్ డివిజన్లోని యాదగిరి రేషన్ షాప్ వీధిలో స్ట్రాం వాటర్ డ్రైన్స్ సిసి రోడ్ల కొరకు.సాయిరాం నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ ధర్మపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్ సిసి రోడ్ల నిర్మాణం. బీరప్ప గడ్డ లక్ష్మీ నరసింహ ఆలయం, లైబ్రరీ, రామాలయం వీధిలో పలు స్ట్రాం వాటర్ డ్రైన్, సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు. విషాతాత్ ఎన్క్లేవ్, అజ్యుత్ నగర్ నుండి మల్లికార్జున నగర్ దారిలో ఉన్న ఇరిగేషన్ నాలాపై కల్వర్టుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందిస్తూ పైన వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

### "ఎమర్జెన్సీ డే" ఇందిరా గాంధీ చీకటి పాలన

# 'సంవిధాన్ హత్యా దివస్'గా పాటించాలి

## బీజేపీ నాయకుడు గంగల రాధాకృష్ణ యాదవ్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 25:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ డేను సంవిధాన్ హత్యా దివస్ గా భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ అన్నారు. బుధవారం ఎమర్జెన్సీ డే ను పురస్కరించుకొని గ్రీన్ ఫీల్డ్ గ్లోబల్ స్కూల్ లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు "ఎమర్జెన్సీ డే" వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బీజేపీ తరపున శివ యాదవ్, ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి మాదాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. అనంతరం రాధకృష్ణ యాదవ్ మాట్లాడుతూ అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని తన నియంత ధోరణితో భారత దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి దేశ ప్రజల గొంతునొక్కే విధంగా రాజ్యాంగాన్ని అవమానపరిచిందని ధ్వజమెత్తారు. జూన్ 25, 1975న ఎమర్జెన్సీ పేరుతో ఒక చీకటి అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని విమర్శించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా నిరసనలు, ఉద్యమాలు చేపట్టిన వారందరినీ అక్రమ అరెస్టుల ద్వారా జైళ్లలో నిర్బంధించి తన నిరంకుశ వైఖరిని చాటుకుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, కొంతమంది ప్రాణాలను కూడా బలి తీసుకుని, తన పదవిని కాపాడుకోటానికి అలివికాని దారుణాలకు ఒడిగట్టిందని తెలియచేసారు. దేశ చరిత్రలో ఇంతటి విషాదాన్ని, ప్రజల జీవితాలలో అంధకారాన్ని మిగిల్చిన జూన్ 25వ తేదీని రాజ్యాంగ అవమాన దినంగా భావిస్తూ బాధ్యత గల భారత పౌరులుగా"సంవిధాన్ హత్యా దివస్"గా గుర్తు పెట్టుకోవాలని అన్నారు. భవిష్యత్ తరాలకు కాంగ్రెస్ పాలకుల అసమర్థత తెలియచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్ గరికపాటి, శ్రీగిరి సత్యనారాయణ, బాలు నాయక్, నరేష్ రెడ్డి, శీను నాయక్, రాము, నవీన్, లింగస్వామి, వంశీ రాజవర్ధన్ రెడ్డి, డివిజన్ బీజేపీ నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - జూన్ 25(నవభూమి ప్రతినిధి):**గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ ఏ పరిధిలో ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత అమ్మవారి మందిరంలో అమావాస్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అగ్నిమాపక భద్రత శిక్షణలో ఎఫ్ఎస్ టిఐ ఉత్తమ సంస్థ

## సీఐఎస్ఎఫ్ భెల్ కమాండెంట్ మంజిత్ కుమార్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 25:** అగ్నిమాపక భద్రత శిక్షణలో ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఒక ప్రముఖ సంస్థగా పేరుగాంచిందని సిఐఎస్ఎఫ్ బీహెచ్ఈఎల్ కమాండెంట్ మంజీత్ కుమార్ అన్నారు. సిఐఎస్ఎఫ్ జాతీయ అగ్నిమాపక పోరాట శిక్షణ ద్వారా 22 రాష్ట్రాలలోని 150 నగరాల నుండి 380 మంది అగ్నిమాపక సిబ్బందికి భెల్ లోని సిఐఎస్ఎఫ్ కు చెందిన ఎఫ్.ఎస్.టి.ఐ. గుర్తింపు పొందిందని తెలిపారు. హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను అనుసరించి భారత ప్రభుత్వం వివిధ విభాగాల అగ్నిమాపక సిబ్బందికి అగ్నిమాపక నైపుణ్యాలను అందించడానికి సిఐఎస్ఎఫ్ ప్రత్యేక కోర్సును రూపొందించిందని తెలియజేశారు. ఇప్పటి వరకు అనేక బ్యాచ్ లను నిర్వహించి 22 రాష్ట్రాలకు చెందిన సుమారు 150 నగరాల నుండి దాదాపు 380 మంది అగ్నిమాపక సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వివరించారు. అత్యవసర పరిస్థితులను రక్షించడంలో, సమస్యను పరిష్కరించడంలో ప్రత్యేకత కలిగిన ఆధునిక అగ్నిమాపక పద్ధతులలో శిక్షణ ఇవ్వడం ద్వారా భారతదేశాన్ని సురక్షితమైన ప్రదేశంగా మార్చడం ఈ శిక్షణ లక్ష్యమని తెలిపారు. దేశంలోని అన్ని నగరాలలో ఏదైనా అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మరింత మంది అగ్నిమాపక సిబ్బందిని సిద్ధం చేయడానికి ఈ శిక్షణ కొనసాగుతుందని సిఐఎస్ఎఫ్ భెల్ కమాండెంట్ మంజీత్ కుమార్ పేర్కొన్నారు.

## "ఎలివ్" డైమండ్స్ బ్రాండ్ షోరూం ప్రారంభం



**హైదరాబాద్ 25 జూన్ ( నవభూమి) :** నూతన శైలిలో లగ్జరీని పరిచయం చేస్తూ, "ఎలివ్" డైమండ్స్ బ్రాండ్ హైదరాబాద్‌లో మొట్ట మొదటి షోరూం ని లాంచ్ చేసింది. తిబరుమల్ జ్యువెల్స్‌కు చెందిన ఈ ప్రీమియం డైమండ్ బ్రాండ్ ఫ్లాగ్‌షిప్ షోరూంను కోకాపేటలో ఘనంగా ప్రారంభించారు. మిస్ యూనివర్స్ తెలంగాణ 2025 మిస్ కశ్వి మిసెస్ ఇండియా 2024 విజేత డాక్టర్ ప్రీతి అడుసుమిల్లి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బ్రాండ్ ప్రతినిధులు పంకజ్ గుప్తా, త్రిశాంక్ గుప్తా %ు% అభిరాం అగర్వాల్‌తో పాటు షోరూం సిబ్బంది ఈవెంట్ లో పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవంలో 'చార్మినార్ కలెక్షన్' ఆవిష్కరించారు. హైదరాబాద్ స్థాపనానికి ప్రతీకగా నిలిచే చార్మినార్ స్ఫూర్తితో, ఈ కలెక్షన్‌ను ప్రముఖ డిజైనర్ పంకజ్ గుప్తా రూపొందించారు. ప్రతి ఆభరణం హస్తకళతో తయారు చేయబడిందని, ఎలాంటి మాస్ ప్రొడక్షన్ జరగదని "ఎలివ్" డైమండ్స్ పేర్కొంది. ప్రతి ఆభరణం ప్రత్యేకంగా ఉంటుంది %-% నాజూకుగా, సొగసుగా ఉంటుంది. సంస్థ లాభాల్లోని కొంత భాగాన్ని 'బేటీ బచావో, బేటీ పడావో' ఉద్యమం మరియు హస్తకారుల సంక్షేమానికి కేటాయిస్తామని "ఎలివ్" డైమండ్స్ యాజమాన్యం తెలిపింది.

భవిష్యత్‌లో బంజారాహిల్స్, కోంపల్లీ, వరంగల్, కోయంబత్తూర్ అలాగే అంతర్జాతీయంగా యునైటెడ్ స్టేట్స్ వంటి ప్రదేశాల్లో విస్తరణను లక్ష్యంగా పెట్టుకుంది "ఎలివ్" డైమండ్స్

## దివంగత జర్నలిస్ట్ సురేష్ కుటుంబానికి రాగిడి లక్ష్మారెడ్డి లక్ష ఆర్థిక సాయం



**ఉప్పల్ -నవ భూమి:** హఠాత్తుగా మరణించిన సీనియర్ జర్నలిస్ట్ మాదిరాజు సురేష్ సంస్మరణ సభలో ప్రకటించిన విధంగా రూ,1లక్ష రూపాయల చెక్కును మల్కాజిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి.దివంగత జర్నలిస్ట్ సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. బుధవారం కుటుంబ సభ్యులకు నేరుగా అందజేసేందుకు ఉప్పల్ ఈస్ట్ కళ్యాణపూర్ లోని సురేష్ ఇంటికి లక్ష్మారెడ్డి,చిలకనగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, సంతోష్ ఇతర అనుచరులతో కలిసి వచ్చి అందజేశారు,ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఈ సహాయంతోనే ఆగకుండా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని తెలిపారు.

## రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన వెంకట్ రెడ్డి

**మేడిపల్లి, నవభూమి, జూన్ 25:**కాలుకు గాయమై హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్న పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# బోనాల ఉత్సవాలు ప్రారంభం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 25:** ప్రారంభంబోనాల ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా . ఆషాడ మాసం బోనాల ఉత్సవాలతో రాష్ట్రంలో పండుగ వాతావరణం మొదలవుతుందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో బోనాల సందడి నెలకొంటుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ శాంతులతో, ఆయురోగ్యాలతో జీవించాలని రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా తల్లి దీవెనలు ఉండాలని సిఎం ఆకాంక్షించారు. జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు బోనాల ఉత్సవాల ఏర్పాట్లు, భక్తుల సదుపాయాల కోసం 20 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## బైక్‌ల చోరీ గ్యాంగ్ అరెస్ట్

- నలుగురిని అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు
- మాదాపూర్ అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 25:** బైక్ చోరీలకు పాల్పడుతున్న ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నలుగురు గ్యాంగ్ సభ్యుల నుండి 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ జోన్ అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం మియాపూర్ పోలీస్ స్టేషనులో కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. జూన్10న మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో ఓ బైక్ చోరీ జరిగినట్టు ఫిర్యాదు రావడంతో రంగంలోకి దిగిన పోలీసులు గ్యాంగ్ కోసం ముమ్మర దర్యాప్తు చేపట్టారు. చదువులో డ్రాప్ ఔట్ అయి తాగుడుకు బానిసైన యువకులు చోరీలకు పాల్పడుతూ జల్సాలు చేస్తున్నారు. ద్విచక్ర వాహనాల దొంగల ముఠా సభ్యులైన యెంకు శ్రీకాంత్ (24), కుంభ వెంకటేశ్వర్లు (23), నల్లగొండ వేణు (20), యెరువ గంగాధర్ శ్రీనివాస్ అఖిల్ రెడ్డి (23) లను అరెస్ట్ చేసి బుధవారం రిమాండుకు తరలించారు. నిందితుల నుండి దాదాపు రూ.30 లక్షల విలువ చేసే 15 బైక్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హ్యాండిల్ లాక్ లేని ద్విచక్ర వాహనాలను గ్యాంగ్ సభ్యులు టార్గెట్ చేసి చోరీ చేసిన వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకెళ్లి విక్రయించారని తెలిపారు. చోరీ చేసిన వాహనాలను విడిభాగాలుగా చేసి అమ్మేవారు. నిందితులపై బేగంపేట్, కెపిహెచ్ బి, చందానగర్, మాదాపూర్, మియాపూర్ పోలీస్ స్టేషనులలో కేసులు నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్, మియాపూర్ ఇన్స్పెక్టర్ కె.క్రాంతి కుమార్, డిఐ రమేష్ నాయుడు, డిఎస్ఐ బి.నరసింహ్మా రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కేసును ఛేదించినందుకు మియాపూర్ ఇన్స్పెక్టర్ కె.క్రాంతి కుమార్, డిఐ జి.రమేష్ నాయుడు, డిఎస్ఐ బి.నరసింహా రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు డి.చంద్రశేఖర్, ఎన్.ప్రేమ్ కుమార్, కానిస్టేబుళ్లు ఎ.సుభాష్ చంద్రబోస్, మల్లికార్జున్, ఎన్.పూర్ణచందర్, ఎల్.జగన్, ఎస్.సాయి కృష్ణలకు తగిన ప్రోత్సాహక రివార్డులు అందజేస్తామని మాదాపూ డిసిపి డాక్టర్ వినీత్ జి. పేర్కొన్నారు.





## మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పోలీసుల అవగాహన సమావేశం





**కూకట్‌పల్లి, జూన్ 25 (నవభూమి ప్రతినిధి):** చెరబండ రాజు కాలనీలో యువత, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి బాలానగర్ సీఐ నరసింహారాజు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నరసింహారాజు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల ఏర్పడే ఆరోగ్యపరమైన, సామాజిక పరిణామాలపై చర్చించారు. యువత మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్ వ్యసనం సమాజానికి ముప్పు కలిగిస్తుందన్నారు. యువత చెడు మార్గాలను వదిలిపెట్టి, సమాజ నిర్మాణంలో సానుకూలంగా భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి కాలనీ యువకులు, సంఘ సభ్యులు హాజరయ్యారు.

## ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బిజెపి శ్రేణుల నిరసన కార్యక్రమం

**కూకట్‌పల్లి, జూన్ 25 (నవభూమి ప్రతినిధి):** వివేకానంద నగర్ డివిజన్ (122) బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి ఆధ్వర్యంలో 'ఆపత్ కాల్' (ఎమర్జెన్సీ డే) నేపథ్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975లో విధించిన ఎమర్జెన్సీని చీకటి అధ్యాయం గా పేర్కొంటూ, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యాంగాన్ని పక్కన పెట్టి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చర్యలకు వ్యతిరేకంగా నేతలు నేను నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన రాష్ట్ర, జిల్లా, మహిళా నాయకులు పాల్గొన్నారు. వారు సంఘటితంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవసరంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాజు, వేణు, భాస్కర్ రెడ్డి, గోపాల్ రావు, సుదర్శన్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.










## రాజరాజేశ్వరి నగర్‌లో వడ్డేపల్లితో కలిసి ఈటల పర్యటన

**కూకట్‌పల్లి, జూన్ 25 (నవభూమి ప్రతినిధి):** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆదివారం రోజున ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ కాలనీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో కలిసి కాలనీలోని పలు సమస్యలను పరిశీలించారు.

రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి కొరత, రాత్రి వేళ ఆకతాయిల ప్రవర్తన తదితర సమస్యలను కాలనీవాసులు ఈటల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ రాజేందర్, ప్రజల సమస్యలపై తగిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశిస్తానన్నారు. ప్రజల సంక్షేమం కోసం బీజేపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవెలప్‌మెంట్‌పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 25:** వివిధ అభివృద్ధి పనుల్లో పురోగతిపై పూర్తి వివరాలను సీఎంకు వివరించిన అధికారులు ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగుతున్న తాగునీటి సరఫరా, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ పనుల ప్రస్తుత పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు అసంపూర్తిగా ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం నగరంలో శానిటేషన్ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని, వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, చికున్ గున్యా లాంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించిన సీఎం రోడ్డుపై నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి వానాకాలంలో డ్రైనేజ్ ఓవర్ ఫ్లో ఉండకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన సీఎం తాగునీరు కలుషితం కాకుండా చూడటంతో పాటు, దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించిన సీఎం హెచ్ సిటీ అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి వివరాలను ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచించిన సీఎం తాగునీటి సరఫరా, డ్రైనేజ్, రోడ్లు, మెట్రో కనెక్టివిటీ, ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించి పూర్తి ప్రణాళికలతో రావాలన్న సీఎం పెరుగుతున్న నగర జనాభా అవసరాలకు అనుగుణంగా రాబోయే 25 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించిన ముఖ్యమంత్రి కోర్ అర్బన్ రీజియన్ కు సంబంధించి ప్రత్యేకంగా సమగ్ర పాలసీ తయారుచేయాలని అధికారులను ఆదేశించిన సీఎం కోర్ అర్బన్ తో పాటు సెమీ అర్బన్, రూరల్ ఏరియాలపైనా ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించే దిశగా చర్యలు తీసుకోవాలన్న సీఎం సమీక్షలో పాల్గొన్న సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎం సెక్రటరీ మాణిక్ రాజ్, పరిధిలోని మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ ఇలంబర్తి, జిల్లా హెచ్ఎం డి ఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి కర్ణన్, ఎఫ్ సి డి ఎ కమిషనర్ కె. శశాంక, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శివరేజ్ బోర్డ్ఎండీ అశోక్ రెడ్డి, ఎమ్మార్డీసీఎల్ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, తదితరులు.

# మట్టి మాఫియాపై చర్యలేవి..?

- కీసర మండలం అధికారులందరినీ మేనేజ్ చేసుకుంటున్న మట్టి మాఫియా డాన్ ?
- కీసర లోని సర్వే నెంబరు 141 లో రోబో స్టాండ్ వెనుక బారీగా మట్టి మాఫియా..
- ప్రభుత్వ భూములే వీరి టార్గెట్.. ప్రతిరోజు యధావిధిగా మట్టి దందా..!
- వాహనాల వేగానికి భయపడుతున్న స్థానిక ప్రజలు..
- తహసిల్దార్ అండదండలతో అక్రమ మట్టి మాఫియా..
- పేరుకు పరుగులు తీసినా.. దొరకని డాన్‌లు?
- రహదారిపై వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం..
- రాత్రి సమయంలో వేగం పెంచిన మట్టి మాఫియా కింగ్





**కీసర, జూన్ 25,(నవభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధి కీసరలోని సర్వే నెంబరు 141 లో రోబో స్టాండ్ వెనుక గల ప్రభుత్వ భూమిలో చేసిన హెచ్ఎండీఏ లేఔట్ లోని గుట్టలను నామరూపాలు లేకుండా చేస్తూ మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియా.. ఈ మట్టి మాఫియా పై కీసర మండల రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అందుకు మట్టి మాఫియా రెవిన్యూ అధికారులకు భారీగా చేతులు తడిపినట్లు స్థానికులు ఆరోపణలు.. మట్టి మాఫియా పేరుతో ఏజెన్సీ ప్రాంతాలనే అణువుగా తీసుకొని మట్టి దందా చేస్తున్న ముఠా రోజుకు రోజుకు వేగం పెంచుతుంది. ఇదేమిటనీ ప్రశ్నించిన వారిని సైతం బెదిరింపులకు పాడుతున్నారు. నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు మాత్రం ఏమై పోయారో.. అర్థం కాని పరిస్థితి. కీసర మండలంలో ఏర్పడిందని పెద్ద ఎత్తున చర్చలు సాగుతున్నాయి. పాఠశాల ప్రారంభమైన నేపథ్యంలో రోడ్డు దాటాలన్న, పాఠశాలలకు పంపించాలన్నా తల్లిదండ్రులకు భయాందోళనలో ఉండిపోయారు. రహదారి గుండా ప్రయాణించే వాహనాలు అయితే మట్టి గడ్డలు మాపై ఎక్కడ పడతాయో అని భయమాంత్రులకు గురవుతున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు కొంతమేరకు స్పందించినా.. మట్టి వరాషి య గా ముఠా వెనక పరిగెడుతున్నారు తప్ప పట్టుకునే పరిస్థితి కనపడలేదని స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఏకంగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ మట్టిని లక్ష్యంగా చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కీసర మండలం తహసిల్దార్ మాత్రం చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండలం వ్యాప్తంగా చూసుకుంటే ఏజెన్సీ ప్రాంతాల్లో రెవెన్యూ భూములు, ఫారెస్ట్ భూములను లక్ష్యంగా పెట్టుకొని నిర్ణీత సమయంలో మైనర్లు వాహనాలు వేగమైతే పసికట్టలేని పరిస్థితిని వాహనదారులు బేంబేలెత్తిపోతున్నారు.

**అక్రమ మట్టి మాఫియాపై చర్యలు ఉండవా..?**

అక్రమార్కులు చేసే అక్రమ భూమాఫియా అక్రమాలకు కొందరు అధికారుల పేర్లు చెప్పుకుంటూ మట్టి తవ్వకాలు సాగించడం విచిత్రంగా ఉంది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు. మండల ప్రజలు అర్థం కాని పరిస్థితి. కీసర మండలములోని తహసీల్దార్ కానీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కానీ సమాధానం వింటే ఎవరైనా సరే ఆశ్చర్యానికి గురి కావాల్సిందే.. నేరుగా సమాచారం ఇచ్చినా వేరే పనుల్లో నిమగ్నమై ఉన్నాం. మేము రాము, వచ్చేసరికి ఆలస్యం అవుతుంది. వాటికి అనుమతులున్నాయి లాంటి సమాధానాలు చెబుతూ కుర్చీలకే పరిమితం అవుతున్నారని మండల ప్రజలు తీవ్ర అగ్రహానికి గురి అవుతున్నారు. పోలీస్ శాఖ ఏమో పై అధికారులకు తెలియజేస్తామని ఆ తర్వాతే చర్యలు తీసుకుంటామని చెప్పుకొస్తున్నారు. మైనింగ్ శాఖ మాత్రం మండలంలో కనపడిన దాకాలేవని ఈ చోద్యం చూస్తుంటే ఎవరికి అందాల్సిన ముడుపులు వాళ్లకి చెందుతున్నాయని అందుకే అక్రమార్కులు పాల్పడుతున్న మాఫియా పై ఎలాంటి చర్యలు అధికారులు తీసుకోవట్లేదని పలువురు బహిరంగనే చర్చించుకుంటున్నారు. అక్రమాలపై ప్రశ్నించిన పాత్రికేయులపై చిత్రీకతీస్తున్న చరవాణిలు గుంజుకునే ప్రయత్నం. ఎదురు దాడి చేసే ప్రయత్నాలు సైతం చేస్తూ మట్టి మాఫియా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరు అయినటువంటి స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు పేర్లు చెప్పుకుంటూ మట్టి మాఫియా డాన్లు పబ్బం గడుపుతూ వారికి చెడ్డ పేరును ప్రస్తావిస్తూ చెలరేగిపోతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానిక మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# సీబీఎస్ఇ నిర్ణయానికి స్వాగతం

**హైదరాబాద్-నవభూమిప్రతినిధి:** జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రముఖ విద్యావేత్త, ట్రస్మా జాతీయ సలహాదారు, Oakwood International Schools (CBSE) ఛైర్మన్, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ వ్యవస్థాపకుడు డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సీబీఎస్ఇ బోర్డు ఇటీవల విడుదల చేసిన రెండు బోర్డు పరీక్షల విధానానికి హృదయపూర్వక స్వాగతం తెలిపారు. 2026 నుండి 10వ తరగతికి విద్యార్థులు సంవత్సరానికి రెండు పరీక్షలు రాయగలగడం, విద్యార్థుల ఒత్తిడిని తగ్గించే గొప్ప దిశగా ఒక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు.



డా. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ "పరీక్షలపై ఉన్న 'హై స్టేక్స్' ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులకు మెరుగుదల అవకాశం ఇవ్వడం ద్వారా విద్యా రంగంలో సహజంగా అభివృద్ధి చేకూరుతుంది. ఇది జాతీయ విద్యా విధానం %-2020 లక్ష్యాలను అనుసరిస్తూ, విద్యార్థి కేంద్రిత విధానాలను ప్రోత్సహిస్తుంది. మాడ్యూలర్ పరీక్షల మార్గదర్శకాలు, ఆబ్జెక్టివ్ వివరణాత్మక ప్రశ్నల మిశ్రమంతో కూడిన నమూనా విద్యా నాణ్యతను పెంపొందిస్తుంది."

విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ విధానాన్ని అవగాహనతో స్వీకరించాలని, అన్ని పాఠశాలలూ ఈ మార్పును అనుసరించి విద్యా వ్యవస్థలో కొత్త శకాన్ని ఆవిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

విశేషంగా:ఈ విధానం విద్యార్థుల పునరాలోచన సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది.

కోచింగ్ కల్చర్‌పై ఆధారపడకుండా పాఠశాల విద్యను కేంద్రంగా ఉంచుతుంది.

మెరుగుదల అవకాశాలు ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను మరోసారి సాధించేందుకు దారిని ఇస్తుంది.

ఈ నిర్ణయం CBSE బోర్డు విద్యా సంస్కరణల్లో కీలక మలుపుగా నిలుస్తుందన్న అభిప్రాయాన్ని డా. గోపాల్ రెడ్డి గారు వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని విద్యా సంస్కరణల దిశగా దేశవ్యాప్తంగా అన్ని బోర్డులు పరిశీలించాలన్నారు.

# ఐఎస్‌బీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆత్మహత్య

**రాయదుర్గం-నవభూమి:** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐఎస్‌బీ (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస)లో అసిస్టెంట్ ప్రొఫెసర్ క్యాంపస్ లోని క్వార్టర్స్ భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. న్యూఢిల్లీకి చెందిన నిఖిల్ మదన్ (37) ఐదేళ్లుగా ఐఎస్‌బీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. క్యాంపస‌లోని క్వార్టర్స్‌లోనే నివాసం ఉంటున్నారు. రెండేళ్లుగా మానసిక కుంగుబాటుతో ఇబ్బంది పడుతున్న నిఖిల్ మదన్.. మంగళవారం రాత్రి తాను నివాసముంటున్న భవనంలోని 17వ అంతస్తు నుంచి దూకారు. తీవ్ర గాయాల పాలైన ఆయన అక్కడికక్కడే మరణించినట్లు గచ్చిబౌలి ఎస్సై శిశుపాల్‌రెడ్డి తెలిపారు.

